# కుమారుడగు దేవుడు

## యేసుక్రీస్తు స్తుతి

### 68 ప్రభువైన యేసునకు స్తుతి

రా – ఆనందభైరవి (చాయ: యేసువంటి ప్రియబంధుఁడు) తా – ఆది

[1]ఘన [2]భవ దుపకృతు – లను మాటికి నే – వినుతింతును దే – నిజసుత= యొనరఁగ నాపై – [3]ననుక్రోశముఁ దగ – [4]నునుపవే క్రైస్తవ – జన విహిత ॥ ఘన॥

1. ధోరణిగా నా – దోసము లెంచకు – సారెకు నాశ్రిత – జనవరదా = [5]పారముఁ దప్పిన – పాతకు నగు నే – నారడివడ నీ – కది బిరుదా॥ఘన॥
2. జలబుద్బుదముతో – సమ మని నాస్థితి – తెలియద నీకది – దేహధరా = ఖలమయ మగు నీ – కర్మినిఁ బ్రోవను – సిలువను బొందిన – శ్రేయఃకరా ॥ ఘన॥
3. మందమతిని నా – యందు నలక్ష్యము – నొందకు దేవ [6]సు – నంద నా = యందముగా నా – డెందము కడుఁ దెలి – వొందఁగ నీ దయ – నందు మా ॥ఘన॥

– మిక్కిలి నమూయేలు

### 69 దైవ స్తుతి

రా – శంకరాభరణము (చాయ: యెహోవా సన్నిధి) తా – ఆది

సర్వదేశములారా – శ్రీ యేసే దేవుండు = ఉర్వి నుత్సాహముతో – గురుస్తోత్రము జేయను రండి ॥సర్వ॥

---

[1]గొప్పయైన [2]నీ ఉపకారములను. [3]ప్రేమ [4]ఉంచుము [5]గట్లు, లేక మేర. [6]సుపుత్రుఁడా. [7]హృదయము.



1. ఆ ప్రభువే దేవుండు – అధికస్తోత్రార్హుండు = భూప్రజలు నందరిని – బుట్టించిన భగవంతుండు ॥సర్వ॥
2. మనము దేవుని వార – ము ను మరి యాయన ప్రజల = మనయము నా ఘనప్రభువు – నెనరుతో మేపెడి గొఱ్ఱెలము ॥సర్వ॥
3. కృతజ్ఞతార్పణలు – కొల్లగను జెల్లింప = నాతని యావరణములో – నతి వినయముతోఁజేరండి ॥సర్వ॥
4. ఆయన దయామయుఁడు – ఆయన కృపామయుఁడు = ఆయన ప్రేమ సత్యం – బనవరతం బుండును నిజమే ॥సర్వ॥
5. శుభనామం మదినుంచి – ప్రభునామం స్తుతియించి = ఘననామం బతిభక్తిన్ – అనయము గొలువుడి జనులారా ॥సర్వ॥
6. పితృపుత్రాత్మకును – ప్రియ మహిమ మగుగాక = ఆదిని నుండినరీతి – ననవరతంబుండును గాక ॥సర్వ॥

– నరెళ్ల నమూయేలు సుబ్బయ్య

### 70 దేవకుమారునికి స్తోత్రము

రా – శంకరాభరణము తా – ఆది

దేవ కుమారా – దీనోపకారా = నా వంక దయఁ జూప – నా యన్న రారా ॥దేవ॥

1. వృక్షముఁ బాసిన – పక్షి నేనయ్యా = అక్షీణ కరుణచే – రక్షింపవయ్యా ॥దేవ॥
2. పాపుల పాలిటి – పరమదయాళూ = దీవించు నీ దయ – దీనునికిపుడు ॥దేవ॥
3. వినుతింతు సద్గుణ – విమల విచారా = ననుఁ బ్రోవవే యేసు – నామావతారా ॥దేవ॥
4. భజనఁ జేసెద నిన్ను – నిజ రక్షకుండ = విజయముఁ జేయవే – నజరేతు వాఁడా ॥దేవా॥
5. కనికర మత్యంత – కరుణయుఁగలదు = నిను నమ్ము వాని చే – తిని వీడ వలదు ॥దేవ॥